శుద్ధమైన తాగునీటిని సరఫరా చేస్తాం

నగర మేయర్ యాదగిరి

కార్పొరేషన్, సెప్టెంబర్ 21 : తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా, శుద్ధమైన తాగునీటిని సరఫరా చేస్తామని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు సూచించారు. లోలెవల్ ప్రాంతంతో నీటి సరఫరాలో తలెత్తిన సమస్యల దృష్ట్యా శనివారం ఫిల్టర్‌బెడ్‌ను మేయర్ పరిశీలించారు. ఫిల్టర్ బెడ్లలో జరగుతున్న నీటి శుద్ధీకరణ విధానం, మోటర్ పంపులు, వాల్స్ పనితీరును పరిశీలించారు. 350 హెచ్‌పీ మోటర్ పంపు వాల్ చెడిపోయి సమస్య తలెత్తడంతో మేయర్ యుద్ధ ప్రాతిపదికన వాల్స్ తెప్పించి మరమ్మతు పనులను చేయించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తాగునీటి సరఫరాలో నాలుగు రోజులుగాలో లెవల్ ప్రాంతంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. ఫిల్టర్ బెడ్‌లో 350 హెచ్‌పీ మోటర్ పంపు వాల్ చెడిపోవడంతో యుద్ధ ప్రాతిపదికన వాల్స్ తెప్పించి సిబ్బందితో మరమ్మతు పనులు చేపడతామన్నారు. మానేరు డ్యాంలోకి కొత్త నీరు వచ్చి చేరడంతో ఫిల్టరేషన్ ప్రక్రియలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఐలేందర్‌యాదవ్, నేతికుంట యాదయ్య, ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హాస్టళ్ల భవనాలు నిర్మించాలి

కలెక్టరేట్, సెప్టెంబర్ 21 : జిల్లాలోని నిరుపేద విద్యార్థులకు ఆశ్రయమిస్తున్న సంక్షేమ వసతి గృహాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని, హాస్టళ్ల పరిరక్షణ సమితి జిల్లా శాఖ కన్వీనర్ రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని ఆ సంఘం జిల్లాశాఖ కార్యాలయంలో నిర్వహించిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. సంక్షేమ వసతి గృహాల పరిరక్షణ సమితి సభ్యుడు రాంకుమార్, వెంకటేశం, తలసాని రాములు, చిక్కుల మదన్‌మోహన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సుందరీకరణ చేయాలి

కార్పొరేషన్, సెప్టెంబర్ 21 : నగరంలోని ప్రధాన మార్కెట్ ఏరియాలో ఉన్న అనభేరి ప్రభాకర్‌రావు విగ్రహం, కోతి రాంపూర్ బైపాస్ రోడ్‌లోని బద్ధం ఎల్లారెడ్డి విగ్రహాలను మరమ్మతులు చేసి, సుందరీకరణ చేయాలని కోరుతూ శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) నగర సమితి ఆధ్వర్యంలో మేయర్ క్యాంపు కార్యాలయంలో మేయర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, న్యాపట్ల రాజు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 21 : జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఏ నిర్మల ఆధ్వర్యంలో విద్యార్థులు శ్వాస మీద ద్యాసే ధ్యానం కార్యక్రమాన్ని నిర్వహించారు. పిరమిడ్ ధ్యాన కేంద్రం హరీశ్ మాట్లాడుతూ ధ్యానంతో ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ పీవో వెంకటరాజిరెడ్డి, సీనియర్ అధ్యాపకులు కనకయ్య, నిత్య పాల్గొన్నారు.

భాషపై నైపుణ్యం సాధించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రావు

మాట్లాడుతున్న జనార్దన్‌రావు

మానకొండూర్, సెప్టెంబర్ 21: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించి భాషపై నైపుణ్యం సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సీహెచ్‌వీసీ జనార్దన్‌రావు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి మూడో శనివారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ, తల్లిదండ్రుల సమావేశంలో భాగంగా మానకొండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. దీర్ఘకాలంగా బడికి హాజరుకాని విద్యార్థుల తల్లిదండ్రులకు ఈసందర్భంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రతి తరగతి నుంచి ఒక్కో సబ్జెక్ట్‌లో ఒక విద్యార్థి ఆదర్శంగా నిలిచేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం మధుసూధనచారి, జిల్లా సమన్వయ కర్త అంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొండాలక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

నివాళుర్పించిన ప్రజాప్రతినిధులు, నాయకులు

కొత్తపల్లి: నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్

కార్పొరేషన్ : బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మేయర్

కొత్తపల్లి /చొప్పదండి/విద్యానగర్/కార్పొరేషన్, సెప్టెంబర్ 21 : జిల్లా వ్యాప్తంగా శనివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పద్మశాలీ, వివిధ సంఘాలు, నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిరంకుశ నిజాం వ్యతిరేక తెలంగాణ ఉద్యమ నాయకులలో కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖమైన నాయకుడన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో కూడా చురుగ్గా పాల్గొని స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన గొప్ప నాయకుడన్నారు. భావి తరాలకు వారు చేసిన త్యాగం, పోరాట పటిమ తెలిసేలా వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. కార్పొరేటర్ ఐలేందర్ యాదవ్, జిల్లా పద్మశాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు. విద్యానగర్‌లో బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బాపూజీ వర్ధంతి నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ బలహీన వర్గాలకు బాపూజీ ఆశా జ్యోతిగా నిలిచారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి కొనియాడారు. చొప్పదండి పట్టణ పద్మశాలీ కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దండె రాజయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని చేనేత కార్మిక సంఘంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు వల్లాల నగేశ్, పవర్,లూం యాజమాన్య సంఘం అధ్యక్షులు ఎన్నం మునీందర్, కౌన్సిలర్స్ మహేశుని సంధ్యమల్లేశం, దండె జమునక్రిష్ణ, దండె లింగన్న, చేనేత సహకార సంఘం అధ్యక్షులు అనుమల్ల నర్సయ్య, జక్కని మల్లేశం, పవర్ లూం కార్మిక సంఘం అధ్యక్షుడు మారంపల్లి నాగభూషణం, చేనేత సహకార సంఘం కార్మికులు పాల్గొన్నారు. విద్యానగర్ నగరంలోని సిరిసిల్ల బైపాస్ రోడ్‌లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గడ్డం శ్రీరాములు ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. పోపా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోలు సత్యనారాయణ, ఎన్‌పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజినీర్ వడ్లకొండ గంగాధర్ హాజరై ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించినారు. జిల్లా ట్రస్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, మోర రాజేశం, వంగర ఆంజనేయులు,గజవెల్లి కనకయ్య,తేల్ల చెంద్ర శేఖర్,ఎలిగేటి శ్రీనివాస్,కొక్కుల గోవర్ధన్,బొల్లి రవి, బొల్లబత్తిని రవీందర్, వెనగంటి సందీప్, వనమాల చెంద్రశేఖర్, జక్కని శ్రీధర్ హాజరై నివాళులర్పించారు. కొత్తపల్లి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో జాతిపిత మహాత్మగాంధీతో కలిసి పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కులస్థులు, యువజన నాయకులు పాల్గొన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద పద్మశాలీ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు వంగర మల్లేశం, తెలంగాణ ప్రాంత రాజకీయ విభాగ అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్, పద్మశాలీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కనక య్య, గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు నరాల రాజయ్య, రవీందర్, సదానందం, పద్మనాభం పాల్గొన్నారు.

జాతీయ సాహస కృత్యాల శిబిరానికి ఎంపిక

జాతీయ సాహస కృత్యాల శిబిరానికి ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

తిమ్మాపూర్ రూరల్, సెప్టెంబర్ 21 : హర్యానా రాష్ట్రం గడ్‌పురిలో నేషనల్ యూత్ అడ్వెంచర్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 6వ తేదీ నుంచి 10 వరకు నిర్వహించనున్న జాతీయ సాహస కృత్యాల శిబిరానికి కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మల్లాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పది మంది విద్యార్థులు లీడర్ ట్రైనర్ షరీఫ్ అహ్మద్ నేతృత్వంలో ఎంపికైనట్లు హెచ్ఎం పీ ఉమారాణి తెలిపారు. సాహస కృత్యాలు నేర్చుకోవడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందుతాయని ఆమె సూచించారు. ఈ శిబిరంలో విద్యార్థులు రాఫెలింగ్ , మౌంటైనీరింగ్ , రివర్ క్రాసింగ్ వంటి విభిన్న సాహస కార్యక్రమాల్లో పాల్గొంటారని చెప్పారు. కాగా, శనివారం పాఠశాలలో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఎంఈఓ మధుసూదనాచారి, స్కూట్ జిల్లా కార్యదర్శి కంకణాల రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

గోపాల్‌రావుపేట ఏఎంసీ నియామకం

వైస్‌పర్సన్ తిరుమల

సత్యనారాయణరెడ్డి

రామడుగు, సెప్టెంబర్ 21 : మండలంలోని గోపాల్‌రావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ నియామకం శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. చైర్‌పర్సన్‌గా రామడుగుకు చెందిన బొమ్మరవేణి తిరుమల, వైస్ చైర్మన్‌గా గోపాల్‌రావుపేటకు చెందిన పిండి సత్యనారాయణరెడ్డిని నియమించారు. సభ్యులుగా తొరికొండ నారాయణ, జక్కుల బాబు, పొన్నం కనుకయ్య, బడుగు ఎల్లయ్య, పొడేటి శంకరయ్య, కంది వేణుగోపాల్‌రెడ్డి, మొలుగూరి రాజశేఖర్, పురంశెట్టి లక్ష్మణ్, మ్యాకల కుమారస్వామి, కుంబాల రాజేశం, కటుకూరి మల్లేశం, బిక్కు మల్ల సత్యనారాయణ, కొక్కెరకుంట సింగిల్ విండో చైర్మన్ వొంటెల మురళీకృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

జమ్మికుంట/ఇల్లందకుంట/హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్21: తెలంగాణ ఉద్యోమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాల ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యు లు, హుజూరాబాద్ ఎమ్మార్వో కనుకయ్యకు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులు శనివారం పట్టణంలోని కార్యాలయంలో ఎమ్మార్వోను కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం.. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు కనకం కుమార స్వామి, సంజీవరెడ్డి, శ్రీ ను యాదవ్, సరోజనా ప్రభాకర్, మల్లాచారి, కుమార్, ప్రవీణ్, రాజు పాల్గొన్నారు. ఇల్లందకుంట మండల కేంద్రంలోని తహసీల్దార్ రాణికి తెలంగాణ ఉద్యమకారులు వినతి పత్రం అందజేశారు. ఉద్యమకారుల పార్లమెంట్ కన్వీనర్ ఎక్కంటి సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారులకు ఇంటి స్థలాలను అందించాలని కోరారు. జమ్మికుంట మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయానికి ఆర్డీవో రమేశ్‌బా బు రాగా, తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని కోరుతూ.. ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆర్డీవో రమేశ్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ సంజీవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి, నాయకులు వీరేశలింగం, మల్లాచారి, జేకే ఉన్నారు.

మోడల్ స్కూల్‌లో చిత్ర లేఖన పోటీలు

శంకరపట్నం, సెప్టెంబర్ 21: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు శనివారం వ్యాస రచన, చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత నినాదాలతో కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సరిత తెలిపారు. అలాగే 'స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో విద్యార్థుల పాత్ర' అనే అంశంపై చిత్రలేఖనం, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. పోటీలలో విద్యార్థులు నబా, చందన, రిషిత, మణిసాయి, దీపక్, అక్షయ్ నందన్ విజేతలుగా నిలిచారు. స్కూల్ కల్చరల్ విభాగం ఉపాధ్యాయులు మహేందర్, ప్రభాకర్, రాజు, మధూకర్‌రావు, రమణారెడ్డి, కనకలక్ష్మి, సంధ్య, జ్యోతి పాల్గొన్నారు.

జూలాజీ డిపార్ట్ మెంట్ ఫిల్డ్ ట్రిప్‌నకు విద్యార్థినులు

కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 14 : కరీంనగర్‌లోని ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు జూలాజీ డిపార్ట్‌మెంట్ ఫిల్డ్ ట్రిప్ కోసం కరీంనగర్‌లోని మత్స్యశాఖ చేపల ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలించారు. ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్రం విభాగం బీఎస్సీ లైఫ్ సైన్సెస్ చివరి సంవత్సరం విద్యార్థుల కోసం ఒక రోజు క్షేత్ర పర్యటన నిర్వహించారు. చేపల పెంపకం పద్ధతులు, ఉత్పత్తులపై విద్యార్థినులకు ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డిపార్ట్ మెంట్ ఎన్ మనోజ్, వై నారాయణ, జే అనిత, కే మౌనిక, రవళీకృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

కొత్తపల్లి, సెప్టెంబర్ 21 : కరీంనగర్ పట్టణంలోని మంకమ్మతోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిలుముల ప్రమీల తెలిపారు. ఇటీవల అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొన్న జీ వైష్ణవి, ఎండీ జిశాన్ ప్రతిభ చూపి ఈ నెల 21 నుంచి 23 వరకు సిరిసిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగే రాష్ట్ర సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. వీరిని సీనియర్ ఉపాధ్యాయులు జాన్ సుధాకర్ , జనార్దన్‌రెడ్డి, అరుణకుమారి, కమల, వ్యా యామ ఉపాధ్యాయుడు భాషబోయిన వేణుగోపాల్‌లు అభినందించారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

జమ్మికుంట, సెప్టెంబర్ 21: విద్యుదాఘాతంతో యూపీకి చెందిన పేయింటర్ రామ్‌ఆషిశ్ (27) మృతి చెందాడు. యూపీ రాష్ట్రంలోని మహారాజ్‌గంజ్‌కు చెందిన రామ్‌ఆషిశ్ ఉపాధి కోసం జమ్మికుంటకు వచ్చాడు. మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో తోటి పేయింటర్లతో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. కాగా, శనివారం రాత్రి స్నానం చేసి ఇంటి ఆవరణలో ఉన్న తీగపై బట్టలు ఆరేసే క్రమంలో కరెంట్ తీగకు తగిలి షాక్ కొట్టగా, అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

కార్పొరేషన్, సెప్టెంబర్ 21 : బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు సూచించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం కారుణ్య నియామకం కింద ఇద్దరు ఉద్యోగులకు మేయర్, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తన చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిత్యం ప్రజలతో సత్సంబంధాలు కిలిగిన నగరపాలక సంస్థలో ఉద్యోగం చేయడం అంటే నేరుగా ప్రజలకు సేవలు అందించే అదృష్టం లభించినట్లేనన్నారు. ఇలాంటి శాఖలో ఉద్యోగం లభించిన వారు బాధ్యతా యుతంగా పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సువార్త, డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణీ పాల్గొన్నారు.

సర్వే నంబర్ 467పై మరోసారి సర్వే

జమ్మికుంట, సెప్టెంబర్21: పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలోని వివాదాస్పద సర్వే నంబర్ 467లో ఓ వ్యక్తి భూకబ్జాకు పాల్పడి ప్రహరీ నిర్మాణం చేపట్టాడనే ఫిర్యాదుల నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు.. శనివారం కరీంనగర్ ఏడీ ప్రభాకర్, కరీంనగర్, హుజూరాబాద్ డీఐలు రవీంద్రాచారి, ఫయాక్‌అలీ, జమ్మికుంట సర్వేయర్ మనోజ్ సర్వేయర్ల బృందం జమ్మికుంటకు వచ్చారు. హుజూరాబాద్ ఆర్డీవో రమేశ్‌బాబు, మండల తహసీల్దార్ రమేశ్‌బాబు సమక్షంలో ప్రభుత్వ, పట్టా భూమి హద్దులు తేల్చేందుకు మరోసారి సర్వేయర్ల బృందం కొలతలు వేశారు. గతంలో హుజూరాబాద్ డీఐ చూపిన హద్దురాళ్లను అనుగుణంగా ముందుకుసాగారు. కబ్జా చేశాడని ఆరోపణల నెదుర్కుంటున్న వ్యక్తి పట్టా భూమిలోనే ప్రహరీ ఉన్నట్లు తేల్చినట్లు తెలిసింది. ఫిర్యాదుల భూమంతా పట్టా భూమిగా నిర్ధారించినట్లు సమాచారం. డీఐ ఆధ్వర్యంలో తయారు చేసిన నివేదికను నేడు జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని అధికారులు తెలిపారు.

బదిలీ అయిన ఎన్టీలు విధుల్లో చేరిక

కలెక్టరేట్, సెప్టెంబర్ 21 : జిల్లా రెవెన్యూ శాఖలో బదిలీ అయిన నాయబ్ తహసీల్దార్లు విధుల్లో చేరారు. వారికి స్థానచలనం కల్పిస్తూ కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం రాత్రి ఉత్తర్వులు విడుదల చేయగా, శనివారం బదిలీ అయిన స్థానాలకు వెళ్లి రిపోర్ట్ చేసి, ఆ వెంటనే విధులకు హాజరయ్యారు. బదిలీ అయిన వారిలో పౌర సరఫరాల శాఖలో విధులు నిర్వర్తించిన టీ విశాలి, కరీంనగర్ రూరల్, శంటకరపట్నం, హుజూరాబాద్ రెవెన్యూ కార్యాలయాల్లో నాయబ్ తహసీల్దార్లుగా కొనసాగిన శంకర్, రమేశ్‌బాబు, పీ సాయికృష్ణ, హుజూరాబాద్ ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వర్తించిన మల్లేశం, హుజూరాబాద్ డివిజన్ ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జిగా కొనసాగిన ప్రేమలత ఉన్నారు. వారితో పాటు బదిలీ అయిన 25 మంది సీనియర్ అసిస్టెంట్లు కూడా విధుల్లో చేరినట్లు పేర్కొన్నారు.

మొగ్దుంపూర్ ఆటో యూనియన్ ఎన్నిక

కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 21: కరీంనగర్ మండలంలోని మొగ్దుంపూర్‌లోని ఆటో యూనియన్ ఎన్నికలు నిర్వహించారు. శనివారం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల్లో ఆటో యూనియన్ అధ్యక్షుడిగా దాడి సంపత్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా బండారు మహేందర్, ప్రధాన కార్యదర్శిగా మైలారం శ్రీనివాస్, క్యాషియర్‌గా దోమ్మాటి రాజుకుమార్, కార్యదర్శిగా పీ రమణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికకు సహకరించిన వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నుకున్నందుకు అభినందలు తెలిపారు.

జ్యూరీ సభ్యుడిగా పొన్నం రవిచంద్ర

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 21 : స్పెయిన్ దేశంలోని బార్సిలోనా పట్టణంలో నిర్వహించనున్న 31వ ఆల్టర్నేటివ్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవానికి జ్యూరీ సభ్యుడిగా కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షుడు, ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ ఆఫ్ ఇండియా సదరన్ రీజియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ డాక్టర్ పొన్నం రవిచంద్ర ఎంపికయ్యారు. ఈ ఏడాది నవంబర్ 14 నుంచి 23 వరకు జరగనున్న ఈ చిత్రోత్సవానికి స్పెయిన్ దేశం నుంచి లౌర్డేశ్ ఫెక్రియా, నార్వే దేశం నుంచి విలియం సవేరేసేన్, ఇండియా నుంచి పొన్నం రవిచంద్రను జ్యూరీ సభ్యులుగా నియమిస్తూ ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ జ్యూరీ కోఆర్డినేటర్ అట్లే హూనన్‌స్ ఈ సక్సేన్ లేఖను పంపించారని ఫెడరేషన్ ఆ ఫ్ ఫిల్మ్ సొసైటీస్ ఆఫ్ ఇండియా సదరన్ రీజియన్ కార్యదర్శి బీఎస్ఎస్ ప్రకాశ్ రెడ్డి తెలిపారు.

గ్రామాలను విలీనం చేస్తే ఉద్యమమే

కొత్తపల్లి, సెప్టెంబర్ 21 : కొత్తపల్లి మున్సిపల్‌తో పాటు బొమ్మకల్, దుర్శేడ్, గోపాల్‌పూర్, చింతకుంట, లక్ష్మీపూర్, మల్కాపూర్ గ్రామాలను కరీంనగర్ మున్సిపల్‌లో విలీనం చేసే ప్రక్రియను విరమించుకోకుంటే ఉద్యమం తప్పదని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. గ్రామాలతో పాటుగా కొత్తపల్లి మున్సిపల్‌ను కరీంనగర్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కలెక్టర్‌కు చేసిన ప్రతిపాదనలను వెంటనే విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే కరీంనగర్ కార్పొరేషన్‌లో కలిసిన విలీన గ్రామాల ప్రజలు ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే చింతకుంట, మల్కాపూర్ గ్రామాల విలీనం వెనక్కి తీసుకోకపోతే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతినాయక్, గంగాధర చందులు హెచ్చరించారు. గ్రామాల ప్రజల మనోభావాలను గుర్తించి విలీనంను విరమించుకోవాలన్నారు.

మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

జమ్మికుంట, సెప్టెంబర్21: మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని, అప్పటి వరకు కనీస వేతనం రూ.26వేలు అందించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియర్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కమిషనర్(మేనేజర్ రాజిరెడ్డి)కు వినతిపత్రం అందించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ఏళ్ల కానంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్లన్నీ నెరవేర్చాలని అన్నారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజమల్లు, పట్టణ అధ్యక్షుడు రత్నాకర్ తదితరులున్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం బహిష్కరణ

హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 21: శనివారం జరగాల్సిన హుజూరాబాద్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అర్ధాంతరంగా ముగిసింది. అధికారులు రాలేదన్న కారణంతో కౌన్సిలర్లు సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. కొన్ని సమావేశాల నుంచి మున్సిపల్ అధికారుల్లో కొందరు సమావేశానికి హాజరు కావడం లేదని, దీని వల్ల పరిపాలన ఇబ్బంది అవుతుందని వారన్నారు. సమావేశానికి అధికారులందరు హాజరైనప్పుడే వస్తామని కౌన్సిలర్లు అన్నట్లు తెలిసింది. దీంతో కౌన్సిల్ సమావేశం మరోసారి అధికారులందరూ హాజరయ్యేలా చూసి నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు.

ఉద్యోగ మేళాకు స్పందన

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 21 : జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో శనివారం అప్ గ్రేడ్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించగా, మంచి స్పందన వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా హెచ్‌డీఎఫ్‌సీ సీనియర్ మేనేజర్ సీహెచ్ వినయ్ కుమార్, బ్యాంక్ మేనేజర్ బీ కుమార్ పాల్గొని విద్యార్థులను ఎంపిక చేశారు. టీపీవో మహ్మద్ అబ్దుల్ సలీం, ఏసీవో బీ సంపత్ కుమార్, ఏవో బీ శ్రావణ్ కుమార్, బీ రామేశ్వరరావు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు పేరు మార్పును వెనక్కి తీసుకోవాలి

తెలంగాణచౌక్, సెప్టెంబర్ 21 : తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాముల పేరు తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలని కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు నగునూరి రాజేందర్, ప్రధాన కార్యదర్శిపెద్ది వేణుగోపాల్ డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో శనివారం వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఒక ప్రాంతానికి చెందిన వ్యక్తి కాదని, దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన నాయకుడన్నారు. ఈ సమావేశంలో నాయకులు అదనపు కార్యదర్శి కొంజర్ల శ్రీకాంత్, కోశాధికారి సుద్దాల వెంకటేశ్ పాల్గొన్నారు.

సోలార్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభం

కొత్తపల్లి, సెప్టెంబర్ 21 : ఫ్రేయర్ ఎనర్జీ భారతదేశపు మొట్టమొదటి సోలార్ ఎ